www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కొనుదుల రమేష్ రెడ్డి



# దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి



**గుంతకల్,జూలై08.అక్షర టైమ్స్:**-ప్రతినిధి గుమ్మనూర్ గుంతకల్ పట్టణం నందు దిగవత స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి ఆధ్వరంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి మాట్లాడుతూ., గుంతకల్ వైసిపి మాజీ ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి.ముందుగా మాజీ ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి,దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన ప్రజలకు అందించిన సంక్షేమ పాలన, రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల సంక్షేమం కోసం చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ పట్టణ ప్రధాన వీధుల గుండా వెళ్లి వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. "రాజన్న రాజ్యం చిరస్థాయి", "వైఎస్సార్ ఆశయాలే మా మార్గం" అంటూ కార్యకర్తలు నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు.తదుపరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అంజి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన బెడ్‌షీట్లు అందజేసి మానవతా సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ., డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. ఆయన చూపిన సేవా మార్గంలో నడుస్తూ ప్రజలకు అండగా నిలవడం ప్రతి కార్యకర్త ధర్మమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు,గుంతకల్ పట్టణం మరియు మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మహానేతకు ఘనంగా నివాళులర్పించారు.

# బీసీల మహాధర్నాకు తరలిరండి

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు

## ధర్నా పోస్టర్లు ఆవిష్కరణ



**అనంతపురం,జులై08.అక్షర టైమ్స్:**- బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ లో నిర్వహించే బీసీల మహాధర్నా కార్యక్రమానికి జిల్లాలోని బీసీలందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం ధర్నాకు సంబంధించి స్థానిక పాతవూరులోని విశ్వకర్మ కళ్యాణ మండపంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ బాబు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు జనాభా దామాషా మేరకు కల్పించాలని, సుప్రీంకోర్టు 50 శాతం సీలింగ్ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రద్దు చేయించాలని, రాజ్యాంగ సవరణ ద్వారా పెంచిన బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని షెడ్యూల్ 9లో చేర్చి రాజ్యాంగ రక్షణ కల్పించాలన్నారు. అలాగే బీసీల స్థానిక సంస్థల రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించాలని, చట్టసభల మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కల్పించాలని, బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని, బీసీ రిజర్వేషన్ల ఖరారు తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలన్న డిమాండ్‌తో ఈ మహాధర్నా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కావున ఈ ధర్నాకు పెద్ద ఎత్తున బీసీ నాయకులు, ప్రజల తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ ఆర్ నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు కేశవ్ కుమార్, విద్యార్థి టౌన్ ప్రెసిడెంట్ భరత్ యాదవ్, స్వర్ణకార సంఘం కార్యదర్శి ముష్టూర్ శ్రీనివాస్ ఆచారి, విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు చంద్రమౌళి ఆచారి, గురు, గౌతమ్, అశోక్, రఘు, నాగేంద్ర, కృష్ణ, శీన, ముఖేష్, సాయి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మహానేత వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు ఘనంగా





## నల్లచెరువులో భారీ ర్యాలీ..

## విగ్రహానికి పూలమాలలు,కేక్ కట్ చేసి నివాళులు

## వైఎస్సార్ సంక్షేమ పాలన చిరస్మరణీయం : మండల కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి

**నల్లచెరువు,జూలై08.అక్షర టైమ్స్:**- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, రైతు బాంధవుడు, అపర భగీరథుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను నల్లచెరువు మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కదిరి అసెంబ్లీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా వైఎస్సార్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మండెం రవికుమార్ రెడ్డి నివాసం వద్దకు చేరుకుని అక్కడి నుంచి భారీ ర్యాలీగా బస్టాండ్ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. విగ్రహానికి పూలమాలలు సమర్పించి, కేక్ కట్ చేసి, "వైఎస్సార్ అమర్ హై" నినాదాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండెం రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా వైఎస్సార్ పేదలు, రైతులు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ఎన్నో చారిత్రాత్మక పథకాలను అమలు చేశారని కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ వంటి పథకాలతో రైతు బాంధవుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ, 104, 108 అత్యవసర వైద్య సేవల ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి తెచ్చారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా వేలాది మంది పేద విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గం సుగమం చేశారని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కొనసాగిస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేశారని, సంక్షేమ పాలనకు కొత్త దిశను చూపారని అన్నారు. ప్రజా సంక్షేమమే వైఎస్సార్ కుటుంబం లక్ష్యమని, ఆ ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తక్కువ సమయంలో సమాచారం అందినా పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, వైఎస్సార్ అభిమానులకు మండెం రవికుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నరసింహారెడ్డి, రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి నరసింహారెడ్డి, పంచాయతీరాజ్ రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల ఆనంద్‌రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పోరెడ్డి వెంకటరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బోనాల ఖాదర్‌వలి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు హైటెక్ రమణానాయక్, పంచాయతీరాజ్ అసెంబ్లీ కన్వీనర్ అక్బర్, ఎస్టీ సెల్ మండల కన్వీనర్ రామాంజులు నాయక్, రైతు సంఘం మండల కన్వీనర్ బి. సూర్యశేఖర్‌రెడ్డి, వాణిజ్య విభాగ జిల్లా కార్యదర్శి గొరంట్ల రమణారెడ్డి, జిల్లా రైతు సంఘం కార్యదర్శి జి. కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు ఏ. లక్ష్మీపతి, సలీం, కృష్ణానాయక్, గ్రామ కన్వీనర్లు, మండల యూత్ కన్వీనర్ మన్సూర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

## 248 మంది విద్యార్థులకు విద్యా, స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



**పుట్టపర్తి,జూలై08.అక్షర టైమ్స్:**- విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిలోని ఎంజేపీ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి 248 మంది విద్యార్థులకు విద్యా, స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించగలడని, అందుకు అవసరమైన అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. డొక్కా సీతమ్మ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందిస్తుండగా, విద్యామిత్ర కార్యక్రమం ద్వారా విద్యా కిట్లు అందిస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి..

## చిన్నారి చికిత్సకు సీఎం సహాయనిధి నుంచి రూ.7.50 లక్షలు



**ఉరవకొండ,జులై08.అక్షర టైమ్స్:**- ఉరవకొండ పట్టణానికి చెందిన ఆరు నెలల చిన్నారి కుమ్మరి లోకేష్ అరుదైన ప్రైమరీ హీమోఫాగోసైటిక్ లింఫోహిస్టియోసిస్ (నూ౨) వ్యాధితో బాధపడుతుండగా, చికిత్స కోసం అతని తల్లిదండ్రులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆశ్రయించారు. వారి విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన మంత్రి, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. మంత్రి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం రూ.7.50 లక్షల ఆర్థిక సాయాన్ని మంజూరు చేసింది. సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.7.50 లక్షల చెక్కును బుధవారం అనంతపురంలోని తన నివాసంలో చిన్నారి తల్లి కుమ్మర లతకు మంత్రి పయ్యావుల కేశవ్ అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారి చికిత్సకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. తమ కష్టకాలంలో వెంటనే స్పందించి అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి పయ్యావుల కేశవ్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# పెన్నహోబిలం ఉద్భవ లక్ష్మీదేవి ఆలయంలో చోరీ



**ఉరవకొండ,జూలై08.అక్షర టైమ్స్:**- అనంతపురం జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఉప ఆలయమైన శ్రీ ఉద్భవ లక్ష్మీదేవి ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు ఆలయ ప్రధాన ద్వారం బీగాన్ని పగులగొట్టి లోపలికి ప్రవేశించి హుండీని ధ్వంసం చేసి అందులోని నగదును అపహరించారు. అనంతరం ఘటనకు సంబంధించిన ఆధారాలు లభించకుండా ఉండేందుకు సీసీ కెమెరాలకు సంబంధించిన డీవీఆర్, ఇతర పరికరాలను కూడా తీసుకెళ్లినట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం నిత్యపూజల కోసం ఆలయానికి వచ్చిన అర్చకులు ప్రధాన ద్వారం ధ్వంసమైనట్లు గుర్తించి వెంటనే దేవస్థాన అధికారులకు సమాచారం అందించారు. అధికారులు పరిశీలించగా హుండీ పగులగొట్టబడినట్లు, అందులోని నగదు కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. ఇటీవలే హుండీ లెక్కింపు నిర్వహించడంతో అందులో సుమారు రూ.500 నుంచి రూ.600 వరకు మాత్రమే నగదు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దేవస్థానానికి చెందిన బంగారు, వెండి ఆభరణాలు బ్యాంకు లాకర్లలో భద్రంగా ఉండటంతో ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. ఘటనపై దేవాదాయ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. పుణ్యక్షేత్రంలో చోరీ జరగడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆలయ భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు.

# రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ షాదాబ్



**గాండ్లపెంట,జులై08.అక్షర టైమ్స్:-** ఎల్ నీనో పరిస్థితులను తట్టుకొని విత్తన గుళికలతో పంట సాగు చేసి అధిక లాభాలు గడ్డించవచ్చునని ఏవో షాదాబ్ రైతులకు సూచించారు బుధవారం మండల పరిధిలో సామల గుంది పంచాయతీ గాజులవారిపల్లి పెద్ద తండాకు చెందిన రైతు తిరుపాల్ నాయక్ పొలంలో ఫ్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్ పద్ధతి ద్వారా 30 రకాల విత్తనాలను కలిపి గుళికలు గా తయారుచేసి సాగు చేశారు తక్కువ వర్షపాతంలో కూడా రైతు ఆర్థికంగా అష్టపోకుండా పంట దిగుబడి సాధించవచ్చునని వివరించారు బీడు భూముల్లో విత్తన గుళికలు సాగు చేసి లాభాలు పొందవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరసింహులు ఎంపీడీవో రామకృష్ణ వ్యవసాయ సిబ్బంది ఏపీ సిఎన్ఎఫ్ సభ్యుడు సుధాకర్ రెడ్డి ఐసీలు ఆర్పీలు శ్యామల శోభ రైతులు పాల్గొన్నారు

# పామిడిలో ఘనంగా దివంగత మహానేత 77వ జయంతి వేడుకలు




**పామిడి,జూలై08.అక్షర టైమ్స్:-** వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, నాగూరుఈశ్వరరెడ్డి, రామకృష్ణ నాయక్ ల ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నివాళులర్పించిన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి గజమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పాలన రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. ఆయన పాలనలో కరువు కాటకాలు వర్షాభావ పరిస్థితులు లేవని, ప్రజలకు రాష్టంలో ఆయన శ్రీరామరక్షణగా, ధైర్యం భరోసా ఉండేదని, కావున వైఎస్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని, ప్రజా సేవయే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు



**పామిడి/గార్లదిన్నె,జూలై08.అక్షర టైమ్స్:-** గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామంలో మహానేత దివంగత మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి చీమల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. "జోహార్ వైఎస్సార్", "కొనసాగిస్తాం వైఎస్సార్ ఆశయాలను" అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ పాలన అంతా రామరాజ్యాన్ని తలపించిందని, ఎస్సీ ఎస్టీ పేద బడుగు బలహీన వర్గాలకు, రైతులకు విద్యార్థులకు మహిళలకు అండగా భరోసాగా నిలిచాడని, బ్యాంకు రుణాలు,ఆరోగ్యం,తదితర అన్ని వర్గాల ప్రజలకు సమానంగా -కూడు గుడ్డ గూడు -తక్కువ కాకుండా చేసిన సేవలను మరువలేని వన్నాడు. అలాంటి పాలన ఆయన తయుడు జగనన్నతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ పిల్లల రవి, కల్లూరు ఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గాంధీ, పాతకల్లూరు అధ్యక్షుడు చితంబరరెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు పీరా, పొప్పు మాబు, బృందావనం రామాంజినేయులు, కేశవయ్య,పిల్లల మల్లికార్జున, దాదా ఖలందర్, నారపరెడ్డి,పొట్టి బాషా, ఆర్. మస్తాన్, పుల్లన్న, షేక్ వలీ, రఘు, ఫోటో రఫీతో పాటు తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు,శ్రేణులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పామిడి శ్రీ అనఘ ఆత్రేయ దత్త పాదుక క్షేత్రంలో ఘనంగా అనఘాష్టమి వ్రతం

**భక్తులతో కిటకిటలాడిన ఆశ్రమం - అన్నప్రసాద వితరణ**





**పామిడి,జూలై08.అక్షర టైమ్స్:-** పామిడి పట్టణంలోని శ్రీఅనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రంలో బుధవారం శ్రీ అనఘాష్టమి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పరమపూజ్య శ్రీగణపతి సచ్చిదానందస్వామీజీ దివ్యానుగ్రహంతో, పూజ్యశ్రీ బాల స్వామీజీ వారి ఆదేశానుసారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో శ్రీ దత్త భక్తులు హాజరయ్యారు.ఉదయం ప్రత్యేక పూజలు, శ్రీ అనఘాష్టమి వ్రతం, మహా మంగళహారతి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అనఘా వ్రత ప్రత్యేక తోరం (రక్ష)ను అందజేసి, అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. గురుదేవుల ఆశీస్సులు పొందేందుకు భక్తులు విశేషంగా తరలివచ్చారు. వ్రత ప్రధాన సేవాకర్తలుగా ఎన్.ఎస్.ఎం. సీతమ్మ,ఎం.హెచ్. లక్ష్మీనారాయణరెడ్డి,దివంగత బండపల్లి రఘునాథ రెడ్డి ధర్మపత్ని బండపల్లి రేవతి కుటుంబ సభ్యులు సేవలు అందించారు. ప్రధాన అన్నదాన సేవను బండపల్లి రేవతి, వారి కుమారుడు బండపల్లి అనిల్ రెడ్డి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీగురుదత్త సేవా సమితి కార్యవర్గ సభ్యులు, ఆలయ అర్చకులు, సేవాదారులు, దత్త భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆచారమ్మ కొట్టాల ఏరియా నందు పర్యటించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్,జూలై08.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణం నందు గల ఆచారమ్మ కొట్టాల ఏరియా 30 వ వార్డు నందు గల మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి పర్యటించి అలాగే శానిటేషన్ యాక్టివిటీస్ పరిశీలించి అలాగే ఆ ఏరియా ప్రజలతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఏరియాను వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకి తెలియజేసి అలాగే సీనియర్ ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ పరిశీలించి ప్రతిరోజు పరిశుభ్రత పాటించాలని అన్న క్యాంటీన్ సిబ్బంది కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవితో పాటు అన్న క్యాంటీన్ సిబ్బంది మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు గుజిరి కాజా



**గుంతకల్,జూలై08.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణం నందు ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు గుజరి కాజా ఆధ్వర్యంలో గుజరి కాజా మాట్లాడుతూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మరియు గుంతకల్ ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు ఈరోజు గుంతకల్ నియోజక వర్గం 22 వ వార్డ్ నందు మేరకు 22 వ వార్డు లో గల 59 మరియు 60 పోలింగ్ బూత్లోనందు ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాంలో నిర్వహించారు బాగంగా ఈదురు (దీూా) సాయి కృపా /వర లక్ష్మి ఆర్ పి వరలక్ష్మి, మరియు ఆర్ పి సుజాత ప్రతి ఇంటింటా మరియు కోన్ని సెంట్రల్ ఓటర్లు ఫోరంలు 6/7/8 వార్డులోని ప్రజలకు ఇవ్వడం జరిగింది వారితో పాటు 22 వ వార్డ్ ఇంచార్జ్ ఎక్స్ కౌన్సిలర్, గుంతకల్ పట్టణ ఉపాధ్యక్షురాలు గుత్తి యాస్మిన్, (దీూా) షైక్ సైఫుల్లా,బోయ సురేష్ ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు గుజిరి మహమ్మద్ ఖాజా, కొలిమి రామాంజనేయులు, మల్లికార్జున, కె వలి భాష , వి.రహంతుల్లా,అజీమ్, ఎ.రఫీక్ మరియు (=ఞా,(వీ=ా),మునిసిపల్ ఆఫీస్ కార్యాలయం సిబ్బంది పర్యవేక్ష చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ గా జి.ఎన్ శ్రీనివాసులు ఎన్నిక



**రాయదుర్గం,జూలై08.అక్షర టైమ్స్:-** రాయదుర్గం పట్టణానికి చెందిన జి.ఎన్ శ్రీనివాసులు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశేషమైన సేవలందించి నందుకు లయన్స్ క్లబ్ అఫ్ రాయదుర్గ సిటిజన్స్ వారు జి.ఎన్.శ్రీనివాసులు గత 19 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ లో సేవ కార్యక్రమాలు చేయడం వలన వారి సేవ ను గుర్తిస్తూ లయన్స్ క్లబ్ గవర్నర్ జి.ఎన్.శ్రీనివాసులు ని 2026-2027 సంవత్సరానికి రీజినల్ చైర్ పర్సన్ గా నియమించినట్లు లయన్స్ క్లబ్ గవర్నర్ వీరుపాక్షిరెడ్డి తెలిపినారు.

# అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కావలి కోట్రేష్ ఏకగ్రీవ ఎన్నిక



**రాయదుర్గం,జూలై08.అక్షర టైమ్స్:-** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా సమితి జనరల్ బాడీ సమావేశం నిన్న అనంతపురంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు. కా. కావలి కోట్రేష్ ను జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గత పదవీ కాలంలో నిరుద్యోగ సమస్యలు, విద్య, వైద్యం, ఉపాధి అంశాలపై కోట్రేష్ చేసిన పోరాటాలను, యువతకు అందించిన నాయకత్వాన్ని గుర్తించి రాష్ట్ర నాయకత్వం, సిపిఐ జిల్లా నాయకత్వం మరోసారి ఈ బాధ్యతలు అప్పగించారు.అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కావలి కోట్రేష్ మాట్లాడుతూకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహిస్తాం విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను పేద యువతకు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేయాలి జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు విస్తృత అవగాహన కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2 లక్షల 30 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలి. పరిశ్రమలు కల్పించి ఉద్యోగాలు ఇవ్వడంలో, వాలంటీర్ వ్యవస్థను పటిష్టపరచడంలో, కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది నిరుద్యోగ భృతి హామీని విస్మరించి నిరుద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై ఉద్యమాలు కొనసాగుతాయి అని తెలిపారు.నాపై నమ్మకం ఉంచి మరోసారి ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర ఏఐవైఎఫ్ నాయకత్వానికి, సిపిఐ జిల్లా నాయకత్వానికి, జిల్లా కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై, ప్రజా సమస్యలపై, ప్రజా సమస్యలపై రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా పోరాటాలు చేస్తాం. హెచ్ నిరుద్యోగులు పక్షాన, పెద్ద మధ్యతరగతి విద్యార్థులు యువత ప్రజలు పక్షాన ఉద్యమాలకు శ్రీకారం చుడతాను" అని తెలిపారు.

# పేద ప్రజల కంటి వెలుగు మా లక్ష్యం అధ్యక్షులు సూర్య ప్రకాష్




**ధర్మవరం,జులై08.అక్షర టైమ్స్:-** పేద ప్రజల కంటి వెలుగు మా లక్ష్యము అని శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు సూర్య ప్రకాష్ తెలిపారు.పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయిబాబా దేవాలయంలో ఉచిత కంటి పరీక్షల మెగా వైద్య శిబిరమును నిర్వహించారు.మాట్లాడుతూ ఈ శిబిరం శ్రీ షిరిడి సాయిబాబా సేవాసమితి, పుష్పగిరి కంటి ఆసుపత్రి కడప, జిల్లా అంతత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా వారి సహకారంతో నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరంలో కంటి వైద్యుల చేత రోగులకు 120 మందికి వైద్య చికిత్సలు అందించగా, 35 మంది కంటి ఆపరేషన్కు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎంపికైన వారందరినీ కూడా కడపలోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ నిమిత్తం తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాంప్రసాద్, కార్యదర్శి కృష్ణమూర్తి, ఉప కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.జి. హై స్కూల్‌లో హెడ్ బాయ్స్ హెడ్ గర్ల్స్ పట్టాభిషేకం






**అనంతపురం,జూలై08.అక్షర టైమ్స్:-** ఎల్.ఆర్.జి. హై స్కూల్‌లో నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులైన హెడ్ బాయ్స్, హెడ్ గర్ల్స్ పట్టాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుబేదార్ ఇంద్ర బహదూర్ ఛత్రి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి. శేషగిరి హాజరయ్యారు. వారు నూతన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, సాష్‌లు అందజేసి బాధ్యతలు స్వీకరింపజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన ప్రవర్తన, సేవాభావం అలవర్చుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నాయకుడిగా ఉండటం అంటే అధికారం కాదు, బాధ్యత అని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతూ, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని నూతన నాయకులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ బొంతు ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం, ఆత్మవిశ్వాసాన్ని అభివృద్ధి చేయడం, సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ కొంకా శేఖర్ కార్యక్రమంలో పాల్గొని నూతనంగా ఎన్నికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు ఇతర విద్యార్థి నాయకులను అభినందించి, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

# పిఎండిఎస్ విధానాన్ని ఆచరించి జీవవైవిధ్యాన్ని పెంపొందించుకోండి: ఏడిఏఎల్ లక్ష్మణ్ నాయక్





**ధర్మవరం,జూలై08.అక్షర టైమ్స్:-** పిఎండిఎస్ విధానాన్ని ఆచరించి జీవ వైవిధ్యాన్ని పెంపొందించుకోవాలని వ్యవసాయ ఏడిఏ లక్ష్మణ్ నాయక్ తెలిపారు.ధర్మవరం మండల పరిధిలోని మల్కాపురం గ్రామం నందు రైతు శ్రీ పక్కీరప్ప పొలంను వారు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతి సేద్యంలో భాగంగా విత్తన గుళికలు తయారు చేసి 2 ఎకరాలలో ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ చేయడం జరిగింది అని తెలిపారు. ఈ విధానం వల్ల ఉపయోగాలు రైతులకు వివరించడం జరిగింది అని తెతెలిపారుఈ విధానంలో ఐదు ప్రధానమైన పంటలతో పాటు దాదాపు 25 రకాల జీవవైవిద్య పంటలకు చెందిన విత్తనాలను బీజామృతంతో కడిగి బంకమన్ను, ఘనజీవామృతము బూడిదలతో పొరలుగా అంటించి ఆరబెట్టిన తర్వాత గొర్రుతో లేదా వెదజల్లడం ద్వారా విత్తడం జరుగుతుంది అని తెలిపారు. పెల్లెటైజేషన్ చేసిన విత్తనాలు తేలికపాటి వర్షం పడినా మొలకెత్తుతాయని తెలిపారు. విత్తనాలు తేమను ఎక్కువ నిలువ చేసుకోవడం వల్ల త్వరగా మొలకెత్తడమే కాకుండా పక్షుల ఇతర కీటకాల నుంచి కొంతవరకు రక్షణ పొందుతాయన్నారు. ప్రారంభ దశలో మొక్కల ఎదుగుదల బలంగా ఉండడంతోపాటు నేలలో సూక్ష్మజీవుల కార్యకలాపాలు పెరిగి నేల మెరుగుపడుతుందని తెలిపారు. మల్కాపురం గ్రామంలో అమలవుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని రాజ్యసభ కేంద్ర సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది అని తెలిపారు. అలాగే పంట సాగు చేసినా రైతు సోదరులందరూ తప్పనిసరిగా ఖరీఫ్ 2026 సంబంధించి పంట నమోదు చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, బీటీఎం ప్రతిభ, వీహెచ్ఏ గోట్లు రాశాజ్యోతి,వ్యవసాయ సిబ్బంది ఆదినారాయణ, పక్కీరప్ప, నాగరత్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నేత్ర దానంతో రెండు కుటుంబాల్లో వెలుగులు నింపిన నేత్ర దాత సూర్యనారాయణ: విశ్వ దీపా సేవా సంఘం





**ధర్మవరం,జులై08.అక్షర టైమ్స్:-** నేత్రదానముతో రెండు కుటుంబాల్లో సూర్యనారాయణ నేత్రదాతగా వెలుగులు నింపాడని విశ్వదీప సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్లమోరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్, కార్యదర్శి జుజారు రఘు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని శాంతినగర్ కి చెందిన కీ శే గాండ్ల సూర్యనారాయణ ( 47) అకాల మరణం చెందగా విశ్వదీప సేవా సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి, వారి అంగీకారం మేరకు అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ డివై కుల్లాయప్ప ,కంటి రెట్రావైల్ సెంటర్ వారి టెక్నీషన్ జి రాఘవేంద్ర ఉదయం కంటి కార్నియా సేకరించడం జరిగింది అని తెలిపారు. నేత్రదానానికి సహకరించిన దాత తల్లి నారాయణమ్మ భార్య కోమల కుమారుడు మణిదీప్ కుమార్తె భార్గవి అల్లుడు అశోక్ తమ్ముళ్లు చంద్రశేఖర్, సుధాకర్, జయరాం, ఓంకార్ బయన్న, విశ్వదీప సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, బిల్లు నాగరాజు, ప్రభాకర్ రెడ్డి , కేశవరెడ్డి, నాగార్జున మాధవ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు నేత్రదానం కొరకు సెల్ నెంబర్ లు 9392323605,9666629841 9059017583,8247724335 9492323912,9703126122 సంప్రదించవచ్చునని తెలిపారు.

# ధర్మవరం డాక్టర్ కు బెస్ట్ మాస్టర్ క్లినీషియన్ అవార్డు




**ధర్మవరం,జులై08.అక్షర టైమ్స్:–** పట్టణంలోని పిఆర్టి వీధిలో గత 12 సంవత్సరాలుగా ఎమ్మెస్ ఫిజియోకే క్లినిక్ ను డాక్టర్ ఎమ్మెస్ వినయ్నడుపుతూ ప్రజల వద్ద విశేష సేవలు అందించినందుకు గాను ఒరిస్సా రాష్ట్రంలోని అహమదాబాద్ మూమెంట్ మాస్ ప్రో అకాడమీ వారు వీరి సేవలను గుర్తించి, జులై 8వ తేదీ ఆన్లైన్ ద్వారా అవార్డు పత్రమును వారు అందుకున్నారు. అనంతరం డాక్టర్ ఎంఎస్ వినయ్ మాట్లాడుతూ ఇటువంటి అవార్డు రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు సేవలు అందించుట అనేది నా బాధ్యత అని వారు తెలిపారు. డైరెక్టర్ కుయులా చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ వారు, అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్టీసీ పరిరక్షణ కార్యక్రమంలో నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన..

**డిపో జేఏసీ కన్వీనర్లు నాగార్జున రెడ్డి ముత్యాలప్ప**



**ధర్మవరం,జూలై08.అక్షర టైమ్స్:–** రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ధర్మవరం పట్టణంలోని ఆర్టీసీ ఉద్యోగులు, జులై 7 వ, 8వ తేదీలలో ఆర్టీసీ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రధాన సమస్యలపై నల్ల బ్యాడ్జీలు ధరించి రెండవ రోజు కూడా ఆర్టీసీ ఉద్యోగులు తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డిపో జేఏసీ కన్వీనర్లు నాగార్జున రెడ్డి, ముత్యాలప్ప మాట్లాడుతూ విద్యుత్ బస్సుల కొనుగోలు, మెయింటెన్స్, విధుల నిర్వహణ ఆర్టీసీ సంస్థ ద్వారానే చేపట్టాలని, ప్రైవేట్ విద్యుత్ బస్సుల సాకుతో మూసివేసిన డిపోలను వెంటనే తెరిపించాలని వారు డిమాండ్ చేశారు. శ్రీ శక్తి స్కీం జీరో టికెట్ మొత్తాన్ని ప్రభుత్వ సంస్థకు చెల్లించాలని, నాలుగు వేలు బస్సులు కొనుగోలు చేసి 15 వేల ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీ శక్తి స్కీమ్ అమలులో సిబ్బంది మహిళా ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని తెలిపారు. జేఏసీ మెమోరాండంలోని డిమాండ్లను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రైవేట్ విద్యుత్ బస్సులు మనకొద్దు–ఆర్టీసీ విద్యుత్ బస్సులే ముద్దు అన్న నినాదాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ముస్తఫా, మధుసూదన్, నజీర్ సాహెబ్, వైవియన్ రెడ్డి, నరసింహులు, మురళి నాయక్, మంజు, బాబు, రామకృష్ణ, తిరుమలేష్, ఆది, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా వాల్మీకి సురేంద్ర



**ఉరవకొండ,జూలై08.అక్షర టైమ్స్:–** ఉరవకొండ పట్టణానికి చెందిన వాల్మీకి సురేంద్రను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అనంతపురం జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా అధ్యక్షుడు కొనకొండ రాజేష్ అధికారికంగా నియామక పత్రాలను వాల్మీకి సురేంద్రకు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సురేంద్రకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన నాయకత్వంలో పార్టీ జిల్లా స్థాయిలో మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన వాల్మీకి సురేంద్ర మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా బాధ్యతాయుతంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్



**గుంతకల్,జూలై08.అక్షర టైమ్స్:–**ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణంలో కసాపురం గ్రామం పవిత్రమైన ప్రసిద్ధ చెందిన పుణ్యక్షేత్రం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అనంతపురం జాయింట్ కలెక్టర్ జెసి సి విష్ణు చరణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు అలాగే ఆలయానికి చేరుకున్న విష్ణు చరణ్ కుటుంబ సభ్యులకు కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం ఈవో మేడేపల్లి విజయ రాజు మరియు వేద పండితులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. అలాగే స్వామివారి దర్శనం తరం వారికి స్వామివారి శేష వస్త్రం స్వామి చిత్రపటం మరియు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు ఈ కార్యక్రమంలో కసాపురం ఆలయం సిబ్బంది మరియు కసాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ అనంతపురం జిల్లా అఫీషియల్ స్పోక్ పర్సన్ గా ఎంపికైనా రంగనాథ రెడ్డి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్ ప్రకటించారు**



**అనంతపురం/రూరల్,జులై08.అక్షర టైమ్స్:–** రంగనాథ రెడ్డి మాట్లాడుతూ ఈ పదవి వల్ల నాకు మరింత బాధ్యతలు పెరిగాయని అని తెలుపుతూ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ కి అలాగే రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్జి కి,జిల్లా అధ్యక్షుడు రాజేష్ కి,సంధి రెడ్డి శ్రీనివాసులు కి ,నేషనల్ కౌన్సిల్ నెంబర్ జంగం రెడ్డి అంకాల రెడ్డి కి, రాష్ట్ర లీగల్ సెల్ పీవీ ప్రతాపరెడ్డి కి నాకు ఈ పదవి రావడానికి సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చోరీ - పాఠశాలలో కాంపౌండ్ లేకపోవుట కారణమా.?

**పాఠశాల వెనుక భాగంలో మందు బాబులకు నిలయంగా మారడమా.?**

**పాఠశాలకు ఉన్న వాచ్మెన్ వృద్ధుడు కావడమా.?**

**ధర్మవరం,జూలై08.అక్షర టైమ్స్:–**పట్టణంలోని శాంతినగర్ లో గల మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో చోరీ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ లక్ష్మి వివరాలు తెలిపారు.పట్టణంలోని శాంతినగర్ లో మున్సిపల్ ప్రాథమిక పాఠశాల కలదు. జూలై 7వ తేదీ తెల్లవారుజామున ఇద్దరు దొంగలు పాఠశాలలోకి దూరి బీగాలను పగలగొట్టి రైస్ ప్యాకెట్ ఒకటి, చిక్కీలు రెండు ప్యాకెట్లు, కోడిగుడ్లు తదితర వస్తువులను దొంగతనం చేశారని తెలిపారు. హెడ్మాస్టర్ రూము పక్కనే మరొక రూమ్ లో టీవీ కలదని, వాటి జోలికి దొంగలు పోలేదని తెలిపారు. తదుపరి హెడ్మాస్టర్ టూటౌన్ పోలీస్ స్టేషన్కు సమాచారం అందించగా, పోలీసులు అక్కడికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును వారు పరిశీలించి అనంతరం కేసు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. మొత్తం మీద పాఠశాల వాతావరణం చూస్తే శాంతినగర్లో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఒకే కాంపౌండ్ లో ఉన్నాయి. అంతేకాకుండా కాంపౌండ్ గోడ కూడా లేకపోవడంతో సులభంగా ఎవరైనా పాఠశాలలో దూరే అవకాశం ఉంది. వృద్ధుడు వాచ్మెన్ గా ఉంటున్నాడు. హుషారుగా ఉన్న వాచ్మెన్ పెట్టి ఉంటే ఈ దొంగతనం జరిగి ఉండేది కాదు. కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాంపౌండ్ గోడను నిర్మిస్తూ, పటిష్టమైన వాచ్మెన్ ను నియమించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. దొంగతనం జరిగిన తీరును సీసీ ఫుటేజ్ లో కూడా ఉండటంవల్ల, ఆ సీసీ ఫుటేజ్ ను వన్ టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి టూ టౌన్ సీఐ జయ నాయక్ మాట్లాడుతూ త్వరితగతిన చోరీచేసిన వారిని పట్టుకుంటామని వారు తెలిపారు. ఇది తెలిసిన వారు చేశారా దొంగతనం? లేదా వేరే మార్గంలో జరిగిందా? అన్నది పోలీస్ విచారణలో తేలాల్సిఉంది.



## విశ్వ భారతి విజయకేతనం సరస్వతీ పుత్రులకు ఘన సన్మానం

**అభినందనలతో పాటు ద**

**నగదు పురస్కారాన్ని అందజేసిన**

**వైయస్సార్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి**

**ఇందుకూరు నారాయణరెడ్డి**

**ధర్మవరం,జులై08.అక్షర టైమ్స్:–** ముదిగుబ్బ పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 594, సాధించిన సి.విశాల ,588, సాధించిన పి,చందన ప్రియ. కు ముదిగుబ్బ విశ్వభారతి పబ్లిక్ హై స్కూల్ విద్యార్థి, విద్యార్థినులను వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇందుకూరు నారాయణరెడ్డి , ఘనంగా సన్మానించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలతో పాటు నగదు పురస్కారాలు అందజేసి తన వంతు ప్రోత్సాహకాన్ని అందించి అభినందించారు. విద్యార్థుల కృషి, పట్టుదలే ఈ విజయానికి కారణమని కొనియాడారు.ఇందుకూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను అభ్యసించి కుటుంబానికి, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.





## వైఎస్సార్ ఆశయాలే చిరస్థాయిగా నిలుస్తాయి.!

**వైఎస్సార్ జయంతి**

**సందర్భంగా చిత్రపటానికి ఘన నివాళి**

**వితంతు మహిళలు, పార్టీ మహిళా**

**కార్యకర్తలకు ఉచిత చీరల పంపిణీ**

**తాడిపత్రి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్**

**పార్టీ మాజీ సమన్వయకర్త వీఆర్ రామిరెడ్డి**

**తాడిపత్రి,జూలై08.అక్షర టైమ్స్:–**జిల్లా క్రైమ్ రిపోర్టర్ విరశేఖర్ రెడ్డి దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా తాడిపత్రిలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. తాడిపత్రి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త వీఆర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం నిరుపేద వితంతు మహిళలు, పార్టీ మహిళా కార్యకర్తలకు ఉచితంగా చీరలను పంపిణీ చేసి సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి దేశ రాజకీయాల్లో సంక్షేమ పాలనకు కొత్త దిశానిర్దేశం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. జలయజ్ఞం వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసిన దూరదృష్టి గల ముఖ్యమంత్రి వైఎస్సార్ అని అన్నారు. ముఖ్యమంత్రిగా తక్కువ కాలమే పనిచేసినా, తన పాలనా విధానాలతో దేశానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడిగా, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైఎస్సార్‌ను జాతి ఎన్నటికీ మరువదని ఆయన అన్నారు. ఆయన ఆశయాలు, సేవా స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కావేటి సముద్రం శంకర్ రెడ్డి, నారాయణస్వామి, దివాకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, రాజు, రామాంజనేయులు రెడ్డి, శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఫ్రీ బస్సు ప్రయాణికులకు ఫ్రీ సమస్యలా.?

**మహిళల ఉచిత ప్రయాణ పథకంపై**

**పెరుగుతున్న అపోహలు..**

**కండక్టర్లు--ప్రయాణికుల**

**మధ్య నిత్యం వాగ్వాదాలు**

**కొంతమంది కండక్టర్ల**

**వ్యవహారశైలిపై మహిళల ఆవేదన..**

**రద్దీ వేళల్లో మరింత గందరగోళం..**

**అవగాహన లోపంతో ఇబ్బందులు**

**ఆర్టీసీపై ప్రజల నమ్మకం..**

**సమస్యలకు సమర్థ పరిష్కారమే లక్ష్యం"**

**ప్రత్యేక కథనం**




**కదిరి,జూలై08.అక్షర టైమ్స్:–**బ్యూరో డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో అమలు చేస్తున్న మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం లక్షలాది కుటుంబాలకు ఊరటనిస్తోంది. రోజూ వేలాది మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తూ ఉద్యోగాలు, వ్యాపారాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చేరుకుంటున్నారు. అయితే, ఈ పథకం అమలులో క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు వెలుగుచూస్తున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రయాణికులు--కండక్టర్ల మధ్య సమన్వయ లోపం, నిబంధనలపై అవగాహన కొరత, రద్దీ సమయాల్లో ఏర్పడుతున్న ఒత్తిడి కారణంగా దాదాపు ప్రతిరోజూ చిన్నచిన్న వాగ్వాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు.

**'ఫ్రీ' అంటే నిబంధనలు లేవా..?**

ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హత కలిగిన మహిళలు గుర్తింపు కార్డు చూపిస్తేనే జీరో టికెట్ జారీ చేయాల్సి ఉంటుంది. అయితే కొందరు మహిళలు గుర్తింపు కార్డులు వెంట తీసుకురాకపోవడం, మరికొందరికి నిబంధనలపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల బస్సుల్లో వాగ్వాదాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. "ప్రభుత్వం ఫ్రీ ప్రయాణం ఇచ్చింది... మళ్లీ టికెట్ ఎందుకు?" అంటూ ప్రశ్నించగా, "జీరో టికెట్ తప్పనిసరి" అని కండక్టర్లు చెప్పడంతో మాటామాటా పెరుగుతున్న సందర్భాలు కనిపిస్తున్నాయి.

**" విసుక్కుంటున్నారు"... మహిళల ఆవేదన**

కొంతమంది మహిళా ప్రయాణికులు తమ అనుభవాలను వివరిస్తూ, కొందరు కండక్టర్లు ప్రశ్న అడిగినా చిరాకుగా స్పందిస్తున్నారని, విసుక్కుంటూ మాట్లాడుతున్నారని వాపోతున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో సహనం కోల్పోయి కఠినంగా మాట్లాడడం వల్ల అవమానంగా భావిస్తున్నామని చెబుతున్నారు. ప్రతి కండక్టర్ ఇలా వ్యవహరిస్తున్నారని కాదు గానీ, కొన్నిచోట్ల ఇలాంటి ఘటనలు ప్రయాణికుల్లో అసంతృప్తిని పెంచుతున్నాయని అంటున్నారు.

**'మహిళలు చేతులు ఊపినా బస్సు ఆపడం లేదు'... మరో ఫిర్యాదు**

గ్రామీణ ప్రాంతాల్లో, కొన్ని బస్‌స్టాప్‌ల వద్ద మహిళలు బస్సు కోసం చేతులు ఊపినా కొన్నిసార్లు బస్సులు ఆగడం లేదని ప్రయాణికులు ఫిర్యాదు చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంటోందని చెబుతున్నారు. అయితే బస్సులు ఆగకపోవడానికి ట్రాఫిక్, సమయ పరిమితులు, బస్సు ఇప్పటికే పూర్తిగా నిండిపోవడం వంటి కారణాలు కూడా ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ, దీనిపై స్పష్టమైన వివరణ లేకపోవడం వల్ల ప్రయాణికుల్లో అపోహలు పెరుగుతున్నాయి.

**రద్దీ వేళల్లో కండక్టర్లపై పని భారం**

ఉదయం కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల సమయాల్లో ఒకే బస్సులో భారీగా ప్రయాణికులు ఎక్కుతుండటంతో కండక్టర్లపై తీవ్ర పని భారం పడుతోంది. ఒకవైపు మహిళలకు జీరో టికెట్లు జారీ చేయడం, మరోవైపు సాధారణ టికెట్లు ఇవ్వడం, చిల్లర లావాదేవీలు నిర్వహించడం, ప్రయాణికుల సందేహాలకు సమాధానం చెప్పడం వంటి బాధ్యతలన్నీ ఒకేసారి నిర్వహించాల్సి వస్తోంది. ఈ ఒత్తిడి కారణంగా కొన్నిసార్లు మాటతీరు కఠినంగా మారుతోందని ఆర్టీసీ సిబ్బంది కూడా చెబుతున్నారు.

**ఇలా చేస్తే సమస్యలకు చెక్**

మహిళల ఉచిత ప్రయాణ నిబంధనలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి. ప్రతి బస్సులో స్పష్టమైన సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలి. కండక్టర్లకు మర్యాదపూర్వక కమ్యూనికేషన్, ఒత్తిడి నిర్వహణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. ప్రయాణికులు తప్పనిసరిగా అవసరమైన గుర్తింపు కార్డులు వెంట ఉంచుకోవాలి. బస్సులు నిలవకపోవడం వంటి ఫిర్యాదులపై ఆర్టీసీ వెంటనే స్పందించి వాస్తవాలు వెల్లడించాలి. తప్పుడు ప్రచారాలను వెంటనే ఖండిస్తూ అధికారిక సమాచారం అందుబాటులో ఉంచాలి.

**సమన్వయం ఉంటేనే పథకానికి సంపూర్ణ విజయం**

మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం సామాజికంగా ఎంతో ఉపయోగకరమైన సంక్షేమ కార్యక్రమం. అయితే దీని విజయవంతమైన అమలుకు ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం, కండక్టర్లు, ప్రయాణికులు పరస్పర సహకారంతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ప్రయాణికులు నిబంధనలు పాటించడం, సిబ్బంది మర్యాదపూర్వకంగా సేవలు అందించడం, అధికారులు నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మాత్రమే ఈ పథకం అసలు లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో చేరుకోగలదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**ఆర్టీసీపై ప్రజల నమ్మకం... సమస్యలకు సమర్థ పరిష్కారమే లక్ష్యం"**

మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలను ఆర్టీసీ యాజమాన్యం సమర్థవంతంగా పరిష్కరిస్తుందనే ఆశాభావాన్ని ప్రయాణికులు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ లక్షలాది మంది మహిళలు ఈ పథకం ద్వారా ప్రయాణిస్తున్న నేపథ్యంలో, అక్కడక్కడా తలెత్తుతున్న చిన్నచిన్న ఇబ్బందులను పెద్ద సమస్యగా కాకుండా, నిర్వహణలో భాగంగా చూడాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు, డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సిబ్బందికి అవసరమైన సూచనలు ఇస్తూ, ప్రయాణికుల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తున్నారని చెబుతున్నారు. మహిళలకు మర్యాదపూర్వక సేవలు అందించడమే కాకుండా, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించే దిశగా మరిన్ని చర్యలు తీసుకుంటే సమస్యలు గణనీయంగా తగ్గుతాయని భావిస్తున్నారు. అలాగే రద్దీ సమయాల్లో అదనపు సర్వీసులు, అవసరమైన చోట అదనపు సిబ్బంది, బస్సుల్లో స్పష్టమైన సూచన బోర్డులు, తరచూ అవగాహన ప్రకటనలు వంటి చర్యలు చేపడితే ప్రయాణికులకు మరింత సౌకర్యం కలుగుతుందని ప్రజలు సూచిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత వేగవంతం చేస్తే ప్రయాణికుల్లో విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావాలంటే ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం, సిబ్బంది, ప్రయాణికులు పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తూ ఈ పథకాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారని ఆర్టీసీపై ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పీఏబీఆర్ నుంచి తాగునీటి పైపులైన్ కోసం సీఎం కు కాలవ విజ్ఞప్తి



**రాయదుర్గం,జూలై08.అక్షర టైమ్స్:–** పెరుగుతున్న పట్టణ తాగునీటి అవసరాల దృష్ట్యా పీఏబీఆర్ ప్రాజెక్టు నుంచి రాయదుర్గం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు ప్రత్యేక పైపులైన్ మంజూరు చేయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విన్నవించారు. మంగళగిరిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన్ను కలిసి ఈమేరకు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం రాయదుర్గం మున్సిపాలిటీలో సుమారు 75వేల జనాభా, 19,989 గృహాలు ఉన్నట్లు తెలిపారు. రాయదుర్గం పట్టణ తాగునీటి అవసరాల విస్తరణ కోసం అమృత్--2 పథకం కింద రూ. 78 కోట్లను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కాలవ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం కనేకల్లు ప్రాంతం నుంచి హెచ్ఎల్సీ కాలువ ద్వారా ముడి నీటిని రాయదుర్గం శివారులోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు తరలించి శుద్ధి చేసిన అనంతరం పట్టణ ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. హెచ్ఎల్సీ కాలువలో ఏటా ఐదు నెలలు మాత్రమే నీరు అందుబాటులో ఉండటంతో ఆ కాలంలో మాత్రమే తాగునీటి పంపింగ్ వీలవుతుందని పేర్కొన్నారు. పట్టణంలో తాగునీటి విస్తరణ కార్యక్రమంలో భాగంగా అమృత్--2 పథకం ద్వారా రాబోయే 30 సంవత్సరాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రక్షిత నీటి పథకం విస్తరణ పనులు ఇటీవల ప్రారంభమయ్యాయని తెలిపారు. డిసెంబర్ 2027 నాటికి ఈ పనులు పూర్తయితే నీటి శుద్ధి సామర్థ్యం 11 మిలియన్ లీటర్ల నుంచి 19 మిలియన్ లీటర్లకు పెరుగుతుందని వివరించారు. ప్రస్తుతం ఉన్న కొళాయి కనెక్షన్లతో పాటు అదనంగా 6,060 కొళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీంతో మొత్తం గృహ కనెక్షన్లు సుమారు 19,000కు చేరుకుంటాయని వెల్లడించారు. అదేవిధంగా పట్టణ తాగునీటి అవసరాలు (ఆవిరి, లీకేజీలు, నిల్వ అవసరాలను (ఆవిరి, లీకేజీలు, నిల్వ అవసరాలను పరిగణనలోకి తీసుకుని) 2028 నాటికి 41.80 మిలియన్ లీటర్లు, 2043లో 48.43 మిలియన్ లీటర్లు, 2058 నాటికి 55.45 మిలియన్ లీటర్లకు చేరుకుంటుందని తెలియజేశారు. ఈ నేపథ్యంలో పట్టణ అవసరాలు తీరాలంటే పీఏబీఆర్ ప్రాజెక్టు నుంచి రాయదుర్గం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వరకు ప్రత్యేక పైపులైన్ నిర్మాణాన్ని జల్ జీవన్ మిషన్ లేదా అమృత్ పథకాల కింద ప్రత్యేక కేసుగా పరిగణించి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రతిపాదన అమలైతే రాబోయే మూడు దశాబ్దాల పాటు రాయదుర్గం పట్టణ ప్రజలకు స్థిరమైన, నిరంతర తాగునీటి సరఫరా అందడంతో పాటు పట్టణ భవిష్యత్ అభివృద్ధికి కూడా బలమైన పునాది పడుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వినతిపత్రంలో కోరారు.

# ఆమిద్యాల ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**ఉరవకొండ,జులై08.అక్షర టైమ్స్:–** దివంగత ముఖ్యమంత్రి, ప్రజానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం ఆమిదల గ్రామంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని వైఎస్ఆర్ కూడలిలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమం కోసం వైఎస్ఆర్ అమలు చేసిన పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేతగా వైఎస్ఆర్ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీరాములు, మల్లప్ప, ఓబయ్య, విజయ్, గణేష్, లోకేష్, సురేష్‌తో పాటు గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పాల్యం గ్రామంలో వైయస్సార్ 77వ జయంతి వేడుకలు



**పామిడి,జూలై08.అక్షర టైమ్స్:–** గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం పరిధిలోని పాళ్యం గ్రామంలో దివంగత నేత ~హా రాజశేఖరరెడ్డి గారి 77 వ జయంతి వేడుకలను గ్రామీణులు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైసిపి పంచాయతీ రాజ్ జిల్లాఉపాధ్యక్షులు, మాజీ ఎంపిపి నారాయణరెడ్డి,మండల్ కన్వీనర్ ఆర్. రామకృష్ణనాయక్ ల ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్సార్ పాలనలోని సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. ఆగ్రామ వైసిపి పార్టీ నేతలు కె.శ్రీనివాసులు, కె.సురేష్,భాస్కర్, మరియు సుధాకర్ నాయక్, కుమార్ స్వామి నాయక్ కార్యకర్తలు అభిమానులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పామిడిలో హౌసింగ్, ఎస్ ఐ ఆర్ కార్యక్రమాల గూర్చి ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం



**పామిడి,జూలై08.అక్షర టైమ్స్:–** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని పంచాయతీ కార్యాలయము నందు ఎంపీడీవో తేజోష్ణ ఆధ్వర్యంలో బుధవారం హౌసింగ్, ఎస్ ఆర్ ఐ ప్రణాళికల పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఓటర్ల సవరణ జాబితాతో సతమతం కావలసిన అవసరం లేదని బిఎల్ఓలు ఓటర్లతో రెండు పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీ తీసుకొని పూర్తి చేయడంతో వేగవంతముగా ప్రణాళిక పూర్తి అవుతుందని ఆమె తెలిపారు బిఎల్ఓ లకు బిఎల్ఏ లతోపాటు అవార్డుల రాజకీయనాయకులు కార్యకర్తలు సహకారం అందించాలని, వీరితో పాటు సచివాలయాల సిబ్బంది ఆశా వర్కర్లు అంగన్వాడీ వర్కర్లు బిఎల్ఓ లకు తోడ్పాటు కావాలన్నారు. అలాగే హౌసింగ్ స్థలముండి ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే డిట్కో హౌసింగ్ స్కీం లో డిపాజిట్లు కట్టిన వారికి కొంతమందికి తిరిగి అందించడమైనదన్నారు. గృహ నిర్మాణం పూర్తి చేయని వారు రెండు నెలల లోపల పూర్తి చేసుకోవాలని లేకుంటే బిల్లులు మంజూరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజోష్ణ,డిప్యూటీ ఎంపీడీవో అశ్వర్థరాయుడు, ఈవో శివమూర్తి, హౌసింగ్ ఏఈ, మరియు హౌసింగ్ లబ్ధిదారులు పంచాయతీ కార్యాలయం సిబ్బంది సచివాలయాల సిబ్బంది ప్రజలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమానికి చిరునామా వైఎస్సార్


## నల్లచెరువులో ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు

## రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దశరథ రామయ్య నాయుడు నివాళి



**కదిరి,జూలై08.అక్షర టైమ్స్:–** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా నల్లచెరువు మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దశరథ రామయ్య నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దశరథ రామయ్య నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ చరిత్రలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. రైతును రాజుగా చూడాలనే సంకల్పంతో ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు, రైతు సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి వేలాది కుటుంబాలకు అండగా నిలిచారని చెప్పారు. అలాగే ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పావలా వడ్డీ రుణాలు, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలించిన మహానేతగా వైఎస్సార్ చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని అన్నారు. కార్యక్రమంలో రైతు విభాగ జిల్లా కార్యదర్శి వై. శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పంచరత్నమ్మ, ఎంపీటీసీ అల్లాపల్లి రామాంజి, సింగిల్ విండో డైరెక్టర్ చెరువు హనుమంత్ రెడ్డి, ఎం.ఆర్. అంజనప్ప, ఓరవాయి గ్రామ ఉపసర్పంచ్ బయారెడ్డి, లక్ష్మీపతి రెడ్డి, కల్లిపల్లి శీను, పూలకుంట నవాజ్, వాల్మీకి అంజి, మేకల రామాంజి, పోలీస్ చిన్నరెడ్డప్ప, యోగి, నడింపల్లి మోహన్ రెడ్డి, ఎల్లారెడ్డి హరి, దొడ్డప్ప, దేవలం వేమనారి, బిల్లూరు రామ్మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, షేక్ సుభాన్, షేక్ మహమ్మద్ వలి, రామ్‌శెట్టి భాస్కర్ రెడ్డి, కడపల, పూలకుంట ఆదెప్ప, భాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రంగుల రాజ్యానికి రారాజు కాపు రాజయ్య



శ్రావణమాసపు తొలివారపు వాన జల్లులతో తడిసిన మట్టివాసనతో 'ఎకోస్ ఆఫ్ ఫోక్ సోల్' పేరుతో కాపు రాజయ్య పెయింటింగ్ ప్రదర్శనలో ఆడబిడ్డలు అడవి నెమైళ్ల కనిపిస్తున్నారు. ఈ చిత్ర ప్రదర్శన మాదాపూర్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో కొలువుదీరింది. తెలంగాణ భాషా సాంస్కృతిక డైరెక్టర్ మామిడి హరికృష్ణ, ఐఏఎస్ జయేష్ రంజన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రదర్శనలో రాజయ్య బతుకమ్మ, బోనాల పెయింటింగులు చూసి భావోద్వేగానికి గురైన మిట్టపల్లి సురేందర్.. 'ఎంతటి అందాల మహరాణివే నీ చుట్టూ పూలన్ని చెలికత్తలే' అంటూ తన పాటను రాజయ్యకు అంకితమిస్తూ, 'ముందుగా వచ్చిన పువ్వుల దీపావళి ఈ రాజయ్య పెయింటింగులు' అంటూ ముగించాడు.

రాష్ట్రానికి రాజముద్ర వలె తెలంగాణ సంస్కృతికి రాజయ్య ముద్ర ఈ పెయింటింగ్‌లు అనడంలో అతిశయోక్తిలేదు. ఆ మధ్య ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్ వచ్చింది. బ్లౌజ్, చీరెల బార్డర్‌కు కాపు రాజయ్య బొమ్మలు.. ఆశ్చర్యపడ్డా! రాజయ్య గీసిన రంగురంగుల డిజైన్లతో రవికెలు, చీరెల డిజైన్లతో పల్లె మహిళల బొమ్మలు ఆధునిక స్త్రీల దుస్తులపై వాలి ఆశ్చర్యగొలిపాయి. అప్పటి–ఇప్పటి మహిళల మధ్య కాపు రాజయ్య ఒక వారధిగా ఉన్నట్లు తోచింది. వారి స్వస్థలం సిద్దిపేట. తెలుగురాష్ట్రాల్లో ఎములాడ రాజన్నను చిత్రించిన సిద్దిపేట రాజన్నను దైవ సమానంగా కొలిచే శిష్యులున్నారు. సిద్దిపేటలోని గ్రామీణ వృత్తికారులైన కంసాలి, వడ్రంగి, కుమ్మరి, చేనేత పనివారల్లోని హస్తకళా రూపాలను, జానపద వారసత్వంలోని గాఢతను అధ్యయనం చేసి బొమ్మలు గీసే రాజయ్యను.. ఎంతోమంది పట్టణానికి వచ్చి డబ్బు సంపాదించమని చెప్పినా రానని తిరస్కరించి సొంత ఊరిలోనే ఉండిపోయిన మహా మనిషి ఆయన.

'రిస్కీలైఫ్'కి జాతీయ పురస్కారం

నాలుగేళ్ల క్రితం ప్రముఖ డైరెక్టర్ శ్యాంబెనగల్‌ని ఇంటర్వ్యూ చేసినప్పుడు తెలంగాణ పల్లెల గురించి చెబుతూ.. సిద్దిపేటను ప్రత్యేకంగా ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలో సిద్దిపేట ప్రాంతంలోని అందమైన లాండ్‌స్కేప్ ఒక్క మైసూర్‌లో తప్ప ఎక్కడా లేదన్నాడు. రాజయ్య సిద్దిపేటను విడిచిరాకపోవడం ప్రకృతితో మమేకమైన ఒక దివ్యమైన అనుబంధం ఏదో ఉండి ఉంటుంది. సిద్దిపేటలోని మార్వాడీ ఇళ్ల గోడలపై ఉండే 'నకాషీ' చిత్రాల ప్రేరణతో రాజయ్య తన చుట్టూ నివసిస్తున్న జానపదుల అమాయకత్వానికి, ఆచార వ్యవహారాలకు ముగ్ధులై వాటినే తన చిత్రాలకు వస్తువులుగా చేసుకున్నారు.

ఫోక్‌స్టైల్ విధానాన్ని ఆకళింపు చేసుకొని 'టెంపోరా' పద్ధతిలో 15 ఏండ్లపాటు వందలాది సీరిస్‌లు గీశారు. గీత కార్మికులు తాటిచెట్టు ఎక్కి కల్లు గీసే 'రిస్కీలైఫ్' చిత్రానికిగాను రాజయ్యకు జాతీయ అవార్డు లభించింది. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే చిత్రకళా సామ్రాజ్యానికి రారాజు అయిన రాజయ్య ఆధ్యాత్మిక చిత్రాలను సైతం గీశారు. 'నల్లమల కొండలు' అనే చిత్రంలో శేషుని నల్లమల కొండలాగ, తలపై తిరుమల క్షేత్రాన్ని, నడుముపై ఆహోబిల క్షేత్రాన్ని, తోకపై శ్రీశైలాన్ని చిత్రించారు. ఆ చిత్రాన్ని చూస్తే పరమ నాస్తికులు సైతం అప్రయత్నంగా 'నమో వేంకటేశాయ' అనక మానరు.

అచ్చమైన తెలుగు జానపద సృష్టి

రాజయ్య చిత్రకళా ధర్మం ఆధునికం, ఆబ్‌స్ట్రాక్ట్, సంప్రదాయం, జానపదం అనే నాలుగు పాదాలపై నడిచింది. మొదట 'వాష్' పద్ధతిలో ఆ తరువాత 'నకాషీ' స్టైల్‌లో అనంతరం 'టెంపరీ' తరహాలో చిత్రాలు గీసిన రాజయ్య బొమ్మలు ఒక పిక్టోరియల్ లాంగ్వేజ్. వీటికి సొంత పదకోశం, వాక్య నిర్మాణం ఉంది. కళాకారుడు కర్తాభావన లేకుండా తానే కళగా మారితే తప్ప బొమ్మల్లో ఇంత గాఢత, గంభీరాన్ని సాధించడం అసంభవం. వేములవాడ, కొమురవెల్లి, కోణార్క్, తిరుమల గుడులు, బుద్ధుని మహాభినిష్క్రమణ, తాంత్రిక, మార్మిక గీతల్లో గీసిన బొమ్మలు చూసి తరించాల్సిందే.

# పంటకు పెట్టుబడేది

## జిల్లా వ్యాప్తంగా 5.42 లక్షల మంది రైతులు.. రావాల్సినది రూ.624 కోట్లు

## ఇప్పటి వరకు ఇచ్చింది 1.14 లక్షల మందికి రూ.26.94 కోట్లు మాత్రమే..

## గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు రైతుల ఖాతాల్లో జమ



యాసంగి సీజన్ రైతు బంధు సాయం కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. సీజన్ ఇప్పటికే ప్రారంభం కాగా కొత్త ప్రభుత్వం ఈ నెల 10 నుంచి పెట్టుబడి సాయం ఇవ్వడం షురూ చేసింది. కానీ.. అందరికీ డబ్బులు పడకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు. జిల్లాలో 5.42 లక్షల మంది రైతులకు రూ.624 కోట్ల పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం తొలి రోజే 1.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే రైతుల అందాయి.

### పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం..

పంట పెట్టుబడి కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సీజన్‌లో ఎకరానికి 5 వేల రూపాయలు రైతులందరి ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ యాసంగి సీజన్‌కు కూడా రైతు బంధు ఇచ్చే ప్రయత్నం చేయగా, కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ నిలిపివేసింది. అయితే.. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దాన్ని అమలు చేయడంలేదు. పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5వేలు ఇస్తున్నది. ఈ నెల 3న కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు ఈ నెల 10నుంచి రైతు బంధు ఇస్తామని చెప్పి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రారంభించింది. కానీ.. జిల్లా వ్యాప్తంగా 5,42,406 మంది రైతులకు రూ.624,14,84,629 పెట్టుబడి సాయం ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1,14,542 మంది రైతులకు రూ.26,94,65,516 మాత్రమే జమ చేసింది. ఒక గుంట జాగా నుంచి ప్రారంభం చేసి ఇప్పటి వరకు ఎకరం భూమి ఉన్న వారికి జమ చేసినట్లు తెలుస్తున్నది.

### గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు..


కేసీఆర్ ప్రభుత్వం గత యాసంగి సీజన్‌లో తొలి రోజే రూ.43కోట్లు రైతుల ఖాతాల్లో రైతు బంధు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే పడ్డాయి. అప్పుడు మొత్తం 1.41 లక్షల మందికి 86,531 ఎకరాలకు సంబంధించి రైతు బంధు ఇచ్చింది. ఇప్పుడు ఈ పది రోజుల్లో 1.14 లక్షల మందికి 52,500 ఎకరాలకు మాత్రమే పడ్డాయి. దాంతో గత యాసంగిలో బీఆర్ఎస్ ప్రభుత్వం జమ చేసిన రైతు బంధు కంటే ఈ సారి చాలా ఆలస్యంగా రైతుల ఖాతాల్లో జమ అవుతుండటంతో తమకు ఎప్పుడు వస్తాయోనని పెద్ద రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు జమ యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు బంధు డబ్బును ప్రభుత్వం ఈ నెల 10నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నది. జిల్లాలో 5,42,106 మంది రైతులకు పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,14,542 మంది ఖాతాల్లో రూ.26,94,65,516 జమ అయ్యాయి. మిగిలిన రైతులకు కూడా వేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. గతంలో వేసిన విధంగానే ఈ సారి కూడా ఎకరానికి ఐదు వేల రూపాయల చొప్పున జమ అవుతున్నాయి.

**శ్రవణ్‌కుమార్, నల్లగొండ డీఏఓ**

**రైతు బంధు కోసం ఎదురుచూస్తున్న**

నేను ఐదెకరాల్లో పొలం పెట్టా. విత్తనాల కోసం కావాల్సిన డబ్బులు బయట తీసుకొచ్చినప్పటికీ ఇంకా నాటు వేసిన కూలోల్లకు ఇవ్వలేదు. దాంతోపాటు ఎరువులకు కూడా డబ్బులు కావాలి. రైతు బంధు వస్తదంటే దాని కోసమే ఎదురు చూస్తున్న. ఎప్పుడు సెల్లుకు మెసేజీ వస్తదేమోనని చూస్తున్న. డబ్బులు పడగానే ఎరువులు తీసుకొని రావాలి.

# తెలుగును తెలుగులో రాయలేమా?




మాతృ భాష.. అమ్మ భాష.. మదర్ టంగ్.. ఎలా చెప్పినా, ఏ భాషలో చెప్పినా సొంత భాష ప్రాధాన్యం ఉండి తీరుతుంది. తెలంగాణ తల్లి/ తెలుగు తల్లి అనగానే భావోద్విగ్నంగా ముడిపడతాం. పడాలి కూడా. భాసించేది భాష. అంటే వెలిగేది, వెలుగును పంచేది. అంటే నిజమైనవెలుగు గురించి చెప్పాలన్నా కాంతిమంతంగా వెలిగే భాష లేకపోతే సాధ్యం కాదన్నమాట.

**అందుకే మండే సూర్యుడి వెలుగును సంకేతిస్తూ భాస్కరుడు అంటున్నాం.**

**మాట కూడా అంతటి సూర్యుడికి**

తక్కువేమీ కాదని భాష అంటున్నాం.మాట్లాడే భాష, రాసే భాష, మాండలిక భాష, ప్రామాణిక భాష, భాషా భేదాలు, భాషా భాగాలు, భాషా శాస్త్రం, భాషోత్పత్తి శాస్త్రం, మెదడు–భాష, భాష–ఆలోచనలు, భాష– సృజనాత్మకత, భాష– అభివృద్ధి%ొ% ఇవన్నీ చాలా లోతైన అంశాలు. ఏ కొద్ది మందికో తప్ప ఎవరికీ పట్టవు. భారతదేశంలో మాతృభాష పరిరక్షణలో తమిళుల స్ఫూర్తి, పట్టుదల ఇంకెవరికీ అబ్బలేదు. అది వారి రక్తంలో అణువణువునా ఉన్నది. మన రక్త పరీక్షలో లేదని తేలింది. ఇంకొన్నేళ్లకు తెలుగుభాష అంతరించిపోతుందని కొందరు అనవసరంగా భయపెడతారు. ఇంత ప్రామాణికమైన లిపి, వాడుక ఉన్న తెలుగు భాష అంతరించిపోదు. ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త భద్రిరాజు కృష్ణమూర్తి లాంటివారు 50 ఏండ్ల కిందటే అంచనా వేసినట్టు కనీసం చివర క్రియాపదం ఒంటికాలి మీద అయినా తెలుగు బతికి ఉంటుంది. 'ట్రైన్ లేట్‌గా వచ్చింది. బ్యాంక్ బ్యాలెన్స్ అయిపోయింది. డోర్ ఓపెన్ కాలేదు. కార్ స్పీడ్‌గా వెళ్లింది' ఇలా మనం రోజువారీ వ్యవహారంలో అద్భుతమైన తెలుగు మాట్లాడుతున్నామనుకుంటున్న తెలుగులో ముప్పాతిక భాగం తెలుగు కాదు. 'ట్రైన్ ఈజ్ లేట్. దేర్ ఈజ్ నో బ్యాలెన్స్. డోర్ ఈజ్ నాట్ ఓపెనింగ్ అని మాట్లాడితే బాధపడాలి కానీ–చివర క్రియా పదంలో అయినా తెలుగుభాష వాడుతున్నందుకు అసలు మనల్ని మనమే అభినందించుకోవాలి. ముప్పాతిక భాగం భాష చచ్చి, పాతిక భాగమే బతుకుతున్నదని బాధపడటం దండుగ. ఆ మాత్రం అయినా బతికిస్తున్నాం కదా అనుకుంటే పండుగ. తెలుగు భాషలో ఒత్తులు నేటితరానికి పెద్ద సమస్య. భాషా పండితులు, మేధావులు, శ్రేయోభిలాషులందరూ ఆలోచించి అసలు ఒత్తులే లేని తెలుగు భాషను ఆవిష్కరించడానికి ప్రయత్నించాలి. ఒత్తులు పలకలేని యాంకర్లను సానుభూతితో అర్థం చేసుకోవాలే గానీ, వారిని సంస్కరించడానికి ప్రయత్నించకూడదు. ఒత్తులు రాయలేనివారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. పూర్తిగా ఇంగ్లిషులో రాయడంతో పోలిస్తే ఒత్తుల్లేకుండా అయినా తెలుగులో రాస్తున్నవారు దేవుళ్లతో సమానం. ఒత్తులేని జాతిని పొత్తిళ్లలో పెట్టుకొని కాపాడుకోవాలి.

'భావం ప్రధానం కానీ, భాష ప్రధానం కాదు' అన్న ఆధునికుల సిద్ధాంతాన్ని భాషా శాస్త్రవేత్తలు నిండు మనసుతో, నిర్మాణాత్మక దృష్టితో, వాస్తవ స్థితిగతుల నేపథ్యంలో అంగీకరించాలి. తెలుగు భాష అంతరించకపోవచ్చు కానీ, తెలుగు లిపి మాత్రం కచ్చితంగా అంతరించిపోయే ప్రమాదం ఉన్నది. దానికి మనమే కారణం. కానీ, మనం ఒప్పుకోం. సినిమా పాటలు విడుదల చేసినా.. భాష తెలుగే అయినా ఇంగ్లీషు లిపిలోనే ఉంటాయి. నెమ్మదిగా తెలు గు భాషను ఇంగ్లీషు లిపిలో రాయడం ఆచారం.